# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




సంచిక : 396 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 26-3 -2025 | వెల : .రూ. 5.00




## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటీ బిల్లు

- సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక
- ప్రసాదాలపై జీఎస్టీ ఎత్తివేత
- ఆర్థికమంత్రి నిర్మలాసీతారమన్ వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానం ఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ -మిగతా 2 లో



## క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

- ఏప్రిల్ 3న ముహూర్తం ఫిక్స్...
- అదే రోజు ప్రమాణ స్వీకారం..
- మొత్తం ఆరు స్థానాలు ఖాళీలు..
- సామాజిక, రాజకీయ సమీకరణాలతో లిస్ట్ ఫైనల్..!
- మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు
- మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు

**హైదరాబాద్, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు -మిగతా 2 లో



## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

గత తీర్పులను ఎలా కాదనగలమన్న ధర్మాసనం

విచారణ ఏప్రిల్ 2 కు వాయిదా

**న్యూఢిల్లీ,**
తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. -మిగతా 2 లో



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో మరో మృతదేహం లభ్యం

- మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తింపు


**హబూబ్‌నగర్, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో -మిగతా 2 లో



## వెనిజులాపై ట్రంప్ కన్నెర్ర

- ఆ దేశం నుంచి చమురు, గ్యాస్ కొంటే పాతిక శాతం సుంకం విధిస్తానని బెదిరింపు
- భారత్‌పై ప్రభావం పడుతుందంటున్న నిపుణులు

**వాషింగ్టన్ మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెనిజులాపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కన్నెర్ర చేశారు. ఆ దేశం నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే ఏ దేశం పైన అయినా సరే ఇరవై ఐదు శాతం సుంకం విధిస్తానని ప్రకటించారు. అమెరికా శత్రు దేశాలతో పాటు మిత్ర దేశాలపై కూడా ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని ముమ్మరం చేసిన విషయం -మిగతా 2 లో



## ముగ్గురు మావోల ఎన్‌కౌంటర్

మృతుల్లో వరంగల్‌కు చెందిన సుధీర్

అతడిపై 25 లక్షల రివార్డు

**ఛత్తీస్‌గఢ్**
: భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతేవాడ-బీజాపూర్ సరిహద్దుల్లో మంగళవారం చోటు చేసుకుంది. దంతేవాడ జిల్లా సరిహద్దు గీదమ్ పోలీస్‌స్టేషన్ -మిగతా 2 లో

## విద్యారంగం పై తీవ్ర నిర్లక్ష్యం



- రిక్రూట్‌మెంట్లు పెరిగినా..డ్రాప్ ఔట్స్ పెరగడమేమిటి
- ప్రభుత్వ తీరును నిలదీసిన బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి
- తమ హయాంలో విద్యావ్యవస్థను పటిష్టం చేశామన్న హరీష్ రావు

**హైదరాబాద్ మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
టీచర్ల రిక్రూట్‌మెంట్ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ పెరగడం ఏమిటని తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ పద్దులుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే రిక్రూట్ చేసిందని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే క్రెడిట్ తీసుకుంటుందని రాకేశ్ రెడ్డి విమర్శించారు. అంతమందిని -మిగతా 2 లో



## విద్యాశాఖలో సంస్కరణలు తెస్తాం

పనితీరును మెరుగుపరుస్తాం

మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్య

టీచర్లు పనిచేయట్లేదు : ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ విమర్శ

**హైదరాబాద్ మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విద్యాశాఖలో సంస్కరణలు తెస్తామని రాష్ట్ర శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు చెప్పారు. ఇందుకోసం శాసనమండలిలో విస్తృతంగా చర్చిస్తామని అన్నారు. విద్య, ఆరోగ్య రంగాలపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిపెట్టిందని గుర్తు చేశారు. గతంలో విద్యాహక్కు చట్టాన్ని తెచ్చిందే తమ ప్రభుత్వమని వివరించారు. వచ్చే కొన్ని -మిగతా 2 లో

## జస్టిస్ వర్మను అభిశంసించాలి

- నోట్ల కట్టల వ్యవహారంపై విచారణ జరపాల్సిందే
- రాజ్యసభలో ప్రతిపక్షాల డిమాండ్
- అఖిలపక్ష భేటీకి చైర్మెన్ పిలుపు

**న్యూఢిల్లీ మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వ్యవహారంపై విచారణకు ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్



వర్మ అధికారిక నివాసంలో భారీ స్థాయిలో నగదు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం -మిగతా 2 లో

## పోలీసుశాఖతో పెట్టుకోవద్దు

కేటీఆర్‌ను హెచ్చరించిన రాజాసింగ్

**హైదరాబాద్, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు చెప్పిన విధంగానే పోలీసులు వింటారని, పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశంతో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఏకంగా రేవంత్ రెడ్డి బెడ్‌రూమ్‌లోకి -మిగతా 2 లో



# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

(మొదటి తరువాయి)

పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ– తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు– సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ– ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు– కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది

# క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

(మొదటి తరువాయి)

మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం–అవమానాలు..అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

(మొదటి తరువాయి)

అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ– చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ–సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ–సులు ఎటు– వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టు–బడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో.. రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన వీధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని... కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు.

## జస్టిస్ వర్మను అభిశంసించాలి

(మొదటి తరువాయి)

తెలిసిందే. దీనిపై ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా స్పందించారు. మంగళవారం రాజ్యసభలో ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు చర్చ లేవనెత్తాయి. నోట్ల కట్టల వ్యవహారంపై నిష్పాక్షికంగా దర్యాప్తు జరగాలని కొందరు డిమాండు చేయగా జస్టిస్ వర్మను అభిశం సించాలని మరికొందరు సూచించారు. ఇది చాలా పెద్ద విషయమని, న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బ తిన్నదని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజరు సింగ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వర్మ ఇంట్లో నగదు రికవరీ అంశంపై చర్చిం చేందుకు రాజ్య సభ ఛైర్మెన్ జగదీప్ ధన్కర్ అఖిలపక్ష సమావేశానికి పిలుపు నిచ్చారు. ఈ వ్యవహారం తీవ్రమైనదిగా ఛైర్మెన్ అభివర్ణించారు. ఈ అంశంపై సభలో అధికార, ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపినట్టు చెప్పారు. దీనిపై కార్యాచరణకు సంబంధించి ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని ఖర్గే సూచించగా, జేపీ నడ్డా అంగీకరించినట్టు తెలిపారు. వారి సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం నిర్వహించనున్నట్టు చెప్పారు. 'జస్టిస్ వర్మ విషయంపై చర్చించేందుకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశాను' అని మంగళవారం రాజ్యసభలో ఛైర్మెన్ అన్నారు. ఈ సమస్య చాలా తీవ్రమైనదని, ఈ అంశంపై ఫ్లోర్ లీడర్లతో చర్చించాల్సిన అవసరం ఉంద న్నారు. జస్టిస్ వర్మ వ్యవహారంలో జరుగు తున్న పరిణామాలు, తొలిసారి ఇందుకు సంబంధించిన సమాచారం సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచడం అసాధారణ విషయంగా తాము ముగ్గురం భావించి నట్టు చెప్పారు.

## విద్యాశాఖలో సంస్కరణలు తెస్తాం

(మొదటి తరువాయి)

సంవత్సరాల్లో పాతబస్తీ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. గత పదేండ్లుగా ఓల్డ్‌సిటీ నిర్లక్ష్యానికి గురైందనీ, నిజానికి అది ఓల్డ్‌సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ అని అభిప్రాయపడ్డారు. తాము ఇచ్చిన హామీలను తప్పకుండా అమలుచేస్తామని ప్రకటించారు. మంగళవారం అసెంబ్లీలో విద్యాశాఖపై చర్చలో పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం తగ్గుతున్నదన్నారు. దీనికి టీచర్లే కారణమని వ్యాఖ్యానించారు. వారి పనితీరు బాగాలేదని చెప్పారు. ఓల్డ్‌సిటీలో సెలవులు ఉన్నప్పుడు పిల్లలు చిన్న చిన్న షాపుల్లో పనిచేస్తున్నారంటూ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. దీనిపై ఆయా షాపులపై కార్మిక శాఖ దాడులు చేసి కేసులు పెట్టాలని చెప్పారు. పిల్లలను పాఠశాలలకు తప్పకుండా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉర్దూ భాషను కాపాడాలనీ, సంబంధిత రంగాల్లో పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పాఠశాలల్లో ఫర్నీచర్ కొన్నారనీ, బెంచీల కొనుగోళ్లల్లో పెద్ద స్కామ్ జరిగిందని ఆరోపించారు. ఒక్కో బెంచీకి రూ. 3000 నుంచి రూ. 4000 అవుతుందన్నారు. కానీ రూ. 18 వేలకు ఖరీదు చేయడాన్ని తప్పుబట్టారు. దీనిపై విచారణ చేయాలని కోరారు. పాఠశాలలతోపాటు ఇంటర్మీడియట్‌లోనూ పిల్లలు డ్రాపౌట్ అవుతున్నారని చెప్పారు. 40 శాతం మాత్రమే హాజరు శాతం ఉంటున్నదని గుర్తు చేశారు. గ్రాడ్యుయేషన్‌లో చేరకపోవడంపై అధ్యయనం చేయించాలని కోరారు. హైదరాబాద్‌లో పబ్‌ల సంస్కృతిని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు.

## వెనిజులాపై ట్రంప్ కన్నెర్ర

(మొదటి తరువాయి)

తెలిసిందే. 'అమెరికా పట్ల వెనిజులా చాలా శతృత్వ ధోరణితో వ్యవహరిస్తోంది. కాబట్టి ఆ దేశం నుండి చమురు లేదా గ్యాస్ కొనుగోలు చేసే ఏ దేశమైనా అమెరికాతో వాణిజ్యం నెరిపితే ఇరవై ఐదు శాతం సుంకం చెల్లించాల్సిందే' అని ట్రూత్ సోషల్ నెట్‌వర్క్‌లో ట్రంప్ స్పష్టం చేశారు. ట్రంప్ హెచ్చరికలు భారత్‌పై ప్రభావం చూపుతాయని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు. 2023 డిసెంబరులోనూ, 2024 జనవరిలోనూ వెనిజులా నుండి ముడి చమురు కొనుగోలు చేసిన దేశాలలో భారత్‌దే మొదటి స్థానం. ఆ దేశం నుండి భారత్ 22 మిలియన్ బ్యారల్స్ చమురును దిగుమతి చేసుకుంది. మన దేశం కొనుగోలు చేస్తున్న మొత్తం ముడి చమురులో ఇది ఒకటిన్నర శాతం. 2023 డిసెంబరులో భారత్ రోజుకు సుమారు 1,91,600 బ్యారల్స్ చమురును దిగుమతి చేసుకుంది. రిలయన్స్ ఇండిస్ట్రీస్ రోజుకు 1,27,000 బ్యారల్స్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) 37,000 బ్యారల్స్, హెచ్‌పీసీఎల్–మిట్టల్ ఎనర్జీ 28,000 బ్యారల్స్ దిగుమతి చేసుకున్నాయి. గత సంవత్సరం జనవరిలో భారత్ దిగుమతులు రోజుకు 2,54,000 బ్యారల్స్‌కు పెరిగాయి. వెనిజులా చేసిన మొత్తం ఎగుమతులలో ఇది దాదాపు సగం. ట్రూత్ సోషల్ వేదికలో ట్రంప్ నూతన టారిఫ్‌ను ప్రకటిస్తూ 'అధ్యక్షుడు డొనాల్డ్ జె ట్రంప్ ఈ రోజు ఓ ప్రకటన చేస్తున్నారు. వెనిజులాపై అమెరికా రెండో దఫా టారిఫ్‌ను విధిస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. డాక్యుమెంటేషన్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చే నెల 2వ తేదీ నుండి సుంకాలు విధిస్తామని పునరుద్ఘాటించారు. ఆ రోజు అమెరికాలో విముక్తి దినోత్సవాన్ని జరుపుకుంటామని ట్రంప్ చెప్పుకొచ్చారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో మరో మృతదేహం లభ్యం

(మొదటి తరువాయి)

మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

## ముగ్గురు మావోల ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

పరిధిలో గ్రామాల్లో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే అక్కడి నుంచి పారిపోయారు. కాల్పుల విరమణ తర్వాత జవాన్లు ఆ ప్రాంతాన్ని జల్లెడపట్టారు. అనంతరం తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. మృతులలో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు(డీకేఎస్‌జడ్‌ఎం) సుధీర్ అలియాస్ సుధాకర్ అలియాస్ మురళితోపాటు ఎస్‌జడ్‌ఎంలు మన్ను బార్సా, పండరూ అతర్ ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. సుధాకర్ తెలంగాణ రాష్ట్రం వరంగల్ ప్రాంతానికి చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. ఇతడిపై ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించింది.

## విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి తరువాయి)


రిక్రూట్ చేశారని చెబుతున్నారు. కానీ గతంలో ఒక్కటే కాలేజీ ఉండేది. ఇప్పుడు 100కు పెరిగాయి. కానీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాలు ఇంకా గణనీయంగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ఆయన తన ప్రసంగంలో విద్యా వ్యవస్థలో ఏర్పడిన లోపాలను ఎత్తిచూపారు. పదేళ్లలో 6,000 ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయని, గత ఏడాది లోపలే 1,800 స్కూళ్లు మూతపడిన విషయం గమనార్హమని చెప్పారు. అప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పారు, ఇప్పుడు వజ్రాల తెలంగాణ అంటున్నారు. కానీ విద్యా రంగం మాత్రం దిగజారిపోతోంది. 1931 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉన్నాయి. ఇన్ని వేల కోట్ల బడ్జెట్ పెట్టినా పరిస్థితి మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. స్కూళ్లలో ఒకటే బాత్రూం ఉంటుంది, అక్కడ పందులు తిరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఎలా ప్రభుత్వ స్కూళ్లలో చదవగలరని అన్నారు. తల్లిదండ్రులు అప్పు చేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ సీఎం వద్ద ఉంది. కానీ సీఎం దగ్గర చాలా పనులు ఉంటాయి. కాబట్టి ఈ శాఖను మరొకరికి అప్పగిస్తే మంచిది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతే డ్రాప్ ఔట్స్ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీనియర్ సభ్యుల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రి–టైర్డ్ ఆఫీసర్ల సహాయంతో పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చాలన్నారు రాకేశ్ రెడ్డి. స్కూళ్లకు కాంపౌండ్ వాల్, శుభ్రమైన వసతులు కల్పించాలని, బడ్జెట్ కేటాయింపులను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాల న్నారు. ఇకపోతే ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.

## పోలీసుశాఖతో పెట్టుకోవద్దు

(మొదటి తరువాయి)

చొచ్చుకెళ్లి మరీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత కూడా.. ఆ సమయంలో తనను అరెస్ట్ చేసిన వారిని ఏమీ చేయలేదని తెలిపారు. కానీ 'మేము అధికారంలోకి వచ్చాక రిటైరైన పోలీసుల మీద కూడా చర్యలు తీసుకుంటాం' అని ఇప్పుడు కేటీఆర్ అంటున్నారని ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు చెప్పిన విధంగా పోలీసులు లీగల్‌గానే పనిచేస్తారని... ఆ విషయం మర్చిపోయారా కేటీఆర్ అని ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టి పోలీసులు జైలుకు పంపిస్తున్నారని... బీజేపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌కు చూశారన్నారు. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు కూడా పంపించారని రాజా సింగ్ గుర్తుచేశారు.

## తెలుగు పంచాంగం 26/3/2025 బుధవారం



సూర్యోదయం - సూర్యాస్తమయం:
సూర్యోదయం: 6:18
సూర్యాస్తమయం: 6:24
తిథి:
కృష్ణ పక్ష ద్వాదశి - ఉదయం 11:01 నుండి మార్చి 27 మధ్యాహ్నం 1:13 వరకు
నక్షత్రం:
ధనిష్ఠ -ఉదయం 9:39 నుండి మార్చి 27 మధ్యాహ్నం 12:06 వరకు
అశుభ సమయాలు (దోష కాలాలు):
రాహుకాలం: మధ్యాహ్నం 12:19 నుండి 1:50 వరకు
యమగండం: ఉదయం 8:49 నుండి 10:19 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 11:02 నుండి 11:50 వరకు
సాయంత్రం 3:31 నుండి 4:19 వరకు
వర్జ్యం: రాత్రి 12:23 నుండి 2:08 (మార్చి 27)
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు):
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:57 నుండి 12:47 వరకు
అమృతకాలం: మధ్యాహ్నం 1:53 నుండి 3:38 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:39 నుండి 5:28 వరకు

# ములుగు జిల్లాలో విత్తన సాగు దందాపై రైతు కమిషన్ విచారణ





**ములుగు, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ములుగు జిల్లాలో బహుళ జాతి కంపెనీల విత్తన సాగు దందా పై వ్యవసాయ రైతు కమిషన్ కలెక్టరేట్‌లో విచారణ చేపట్టింది. కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ విచారణకు కమిషన్ సభ్యులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, మొక్కజొన్న సాగు బాధిత రైతులు హాజరయ్యారు. సమావేశం దాదాపు మూడు గంటల పాటు కొనసాగింది. బాధిత రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని, అధికారులు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. నిపుణుల కమిటీ పరిశీలనలో వెలుగులోకి వచ్చిన అంశాలను అధికారుల ముందు ఉంచి, పూర్తి వివరాలను రాబట్టారు. కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రైతుల విత్తన హక్కులు బహుళ జాతి కంపెనీల ఆధీనంలోకి వెళ్లాయని, ఇది రైతుల హక్కులకు భంగం కలిగించిందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విత్తన నియంత్రణ, ధర నిర్ణయంలో సమర్థమైన వ్యవస్థలు బాధ్యతగా పని చేశాయని గుర్తుచేశారు. కానీ, 2014 నుంచి 2023 వరకు బహుళ జాతి సంస్థలు రైతులను ఆర్థికంగా దెబ్బతీయడమే కాకుండా, కోట్ల రూపాయలను కట్టబెట్టుకున్నాయని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో జరిగిన సంఘటనల ఆధారంగా నిపుణుల కమిటీ సిఫార్సులతో కూడిన సమగ్ర నివేదికను కమిషన్ సిద్ధం చేస్తోందని, రాష్ట్రానికి వర్తించే విధంగా నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంలో ఒక రైతు ఆత్మహత్య ఘటనను తీవ్రంగా పరిగణించి, ఆ కారణాలపై కమిషన్ విచారణ చేసింది. కమిషన్ సమావేశంలో ప్రైవేట్ అప్పులిచ్చేవారి చట్టవిరుద్ధ చర్యలు, బహుళ జాతి సంస్థల యజమానుల చేత రైతులపై జరిగిన మోసాన్ని బట్టబయలు చేశారు. 1/70 ఆదివాసి ఏరియాలో చోటుచేసుకుంటున్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలను కూడా కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. ఈ కార్యక్రమంలో కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, సభ్యులు కెవియన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, రాములు నాయక్, సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఐటిడిఏ డైరెక్టర్ ఐఏఎస్ చిత్ర మిశ్రా, ములుగు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, రైతు కమిషన్ మెంబర్ సెక్రటరీ సంధ్యారాణి, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ విచారణ ద్వారా, రైతుల ఆర్థిక ఇబ్బందులను తొలగించేందుకు, వారి సమస్యల కోసం శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు ప్రయత్నాలు ముమ్మరమవుతున్నాయి. విరివిగా చర్చలు జరిపి, అన్ని అధికారిక మద్దతుతో వేగంగా నిర్ణయాలు తీసుకోనున్నట్లు వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ వెల్లడించింది.

## సూర్యలక్ష్మి కాటన్ మిల్లు కార్మికుల సమస్యలపై చర్చలు



**ఆమనగల్, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ల ఆమనగల్‌లోని సూర్యలక్ష్మి కాటన్ మిల్లు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమైన ముందడుగు వేయబడింది. కార్మికుల న్యాయమైన గౌరవ వేతనాలను నిర్ధారించేందుకు మినిమమ్ వేజెస్ బోర్డుతో చర్చలు జరిపేందుకు ఐఎన్టీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్ కృషి చేశారు. ఈ నేపథ్యంలో కార్మిక శాఖ చైర్మన్ జనక్ ప్రసాద్‌ను కలిసి సమస్యలపై చర్చించటం ద్వారా కార్మికుల సంక్షేమానికి దోహదపడే చర్యల ప్రతిపాదనలను అందజేశారు. ఈ సమావేశంలో మిల్లులో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితులు, వేతనాల అసమానతలు, జీవన ప్రమాణాల మెరుగుదల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర చర్చ జరిగింది. కార్మికుల కృషిని గుర్తించి, వారికి తగిన వేతనాలు అందించటం సమాజానికి మంచి మార్గం అని ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కలయికతో, కార్మికులకు న్యాయం చేకూర్చే మార్గంలో మరింత ముందడుగు పడుతుందని విశ్వసించారు.

## కడ్తాల్ లయన్స్ కంటి ఆసుపత్రిని సందర్శించిన జిల్లా మాజీ గవర్నర్లు

**కడ్తాల్, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కడ్తాల్ లయన్స్ కంటి ఆసుపత్రి ఇటీవల జిల్లా మాజీ గవర్నుల సందర్శనకు ఆతిథ్యమిచ్చింది. చెన్న కిషన్ రెడ్డి ప్రోత్సాహంతో ప్రారంభమైన ఈ ఆసుపత్రి స్థానికుల కంటి ఆరోగ్యానికి ఎనలేని సేవలు అందిస్తోంది. ప్రతి వారం ఐదు నుంచి పది కంటి శుక్లాల శస్త్రచికిత్సలే కాకుండా, ఆ ప్రాంత ప్రజలకు మసకదృష్టికి అద్భుత పరిష్కారాలను అందిస్తోంది. ఈ సందర్భంగా, ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఆర్. సునీల్ కుమార్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు విజయవంతంగా నడుస్తుండటానికి చెన్న కిషన్ రెడ్డి కృషి ముఖ్యమని ప్రశంసించారు. అతని అంకితభావం వల్లే ఈ దూర ప్రాంతంలో అత్యుత్తమ సేవలు అందుతున్నాయని, ప్రత్యేకంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమంగల్ మరియు కడ్తాల్ లయన్స్ క్లబ్ ప్రయత్నాలను అభినందించారు. ఎల్‌సీఐఎఫ్ ఏరియా లీడర్ లయన్ నరేందర్ రెడ్డి



మాట్లాడుతూ, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ మద్దతుతో ఇలాంటి సామాజిక ప్రాజెక్టులు నడపడం చాలా హర్షణీయమని తెలిపారు. ప్రతి సభ్యుడు ఈ సేవల గురించి తెలుసుకోవడంతో పాటు, స్థానిక ప్రజలందరూ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా గవర్నర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ, చెన్న కిషన్ రెడ్డి సమర్పణతను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో మొదటి గవర్నర్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి, రెండవ గవర్నర్ సురేష్ జగ్నాని, ఇమీడియట్ ఫాస్ట్ గవర్నర్ హరి నారాయణ బట్టడ్, కొత్తగా ఎన్నికైన రెండవ గవర్నర్ డాక్టర్ శశికాంత్, అలాగే డాక్టర్ రాజగోపాల్ రెడ్డి, టీకేఎస్ శర్మ, ఏ. నటరాజ్, ఎస్.ఎస్. మల్హోత్రా, జే. రమేష్ బాబు, ఎం. ప్రేమ్ కుమార్, మనోజ్ కుమార్ పురోహిత్, ఎస్. రాధాకృష్ణ, జూలూరి రఘు, డాక్టర్ దామోదర్ రెడ్డి, డాక్టర్ వెంకట్ రెడ్డి, కండె ఓంకారం, కృష్ణమూర్తి, తాళ్ళ అంజయ్య, అశోక్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

-బీశ్వ క్రిష్ణయ్య ఉద్యోగ పదివి విరమణ సన్మానోత్సవ కార్యక్రమం
-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బీశ్వ క్రిష్ణయ్య





**ఫరుక్ నగర్, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయంగా నిలిచి పోతుంది అని ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరుక్ నగర్ మండలం రాయికల్ గ్రామ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పదవి విరమణ పొందుతున్న బీశ్వ క్రిష్ణయ్య ఉద్యోగ పదవి విరమణ సన్మాన మహొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బీశ్వ క్రిష్ణయ్య.ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న బీశ్వ క్రిష్ణయ్యను సన్మానించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమం లో సభాధ్యక్షులు కే శారద ,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జయ్యమ్మా, యూటీఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటప్ప, Pacs ఛైర్మెన్ బక్కన యాదవ్ మాజీఎంపీటీసీలు బిశ్వ రామక్రిష్ణ,అరుణ వెంకట్ రెడ్డి, నాయకులు విష్ణు గౌడ్,వెంకటేష్,శ్రీను, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.ద


## కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు



**కల్వకుర్తి, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌లో గాంధీనగర్ కాలనీకి చెందిన జాంగీర్ తన కొడుకు రుక్నోద్దీన్ కనిపించకుండా పోవడం పై మిస్సింగ్ కేసు ఫిర్యాదు చేశారు. డిసెంబర్ నెలలో ఇంటి నుండి వెళ్లిన రుక్నోద్దీన్ అప్పుల బాధను తట్టుకోలేక ఇంటికి తిరిగి రాకపోయాడని తెలిసిన బంధువులను, స్నేహితులను సంప్రదించినా అతని ఆచూకీ తెలుసుకోవడానికి జాంగీర్ చేసిన ప్రయత్నాలు ఫలితాన్ని ఇవ్వలేదు.
చివరకు పోలీసుల సహాయం కోరగా, కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాధవ రెడ్డి తెలిపారు. దర్యాప్తు కొనసాగుతున్నదని, అదృశ్యమైన వ్యక్తి మహబూబ్ నగర్ చౌరస్తాలో బ్యాంక్ ఎదురుగా ఫోటోగ్రాఫర్ దుకాణం నిర్వహించే వ్యక్తి అని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు వివరించారు.

## సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు

- మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్



**కడ్తాల్, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు, అని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్ లో వైస్ ఎంపీపీ ఆనంద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ సాయి చంద్ రజిని పాల్గొన్నారు.ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షను ఆచరించే ముస్లింలకు ఇచ్చే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. అంతకు ముందు మజీద్ ఇమామ్ మౌలానా జహీరుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దసరత్ నాయక్. మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబల పరమేష్. మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ. రహుఫ్, హైమద్ జాన్ని, జంగిర్ అలీ, లయక్ అలీ, జావేద్. ఇర్షాద్. దాసు. ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ వీరశైవ మహేశ్వర అర్చక సమాఖ్య అధ్యక్షునిగా మూలమఠం అమర్నాథ్

-ప్రధాన కార్యదర్శిగా తరిణిమఠం కళ్యాణ్
-ఏకగ్రీవంగా జరిగిన షాదనగర్ వీర మాహేశ్వర అర్చక సమాజం ఎన్నికలు
-నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన తాలూకా జంగమ సమాజం అధ్యక్షులు మఠం రాచయ్య



**షాదనగర్, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాదనగర్ బంగారు మైసమ్మ దేవాలయం లో సోమవారం నాడు జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. షాద్నగర్ తాలూకా జంగమ సమాజం అధ్యక్షులు శివశ్రీ మఠం రాచయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షులుగా మూల మఠం. అమర్ నాథ్ స్వామి, ప్రధాన కార్యదర్శి గా తరిణి మఠం కళ్యాణ్ స్వామి, కోశాధికారి గా మఠం ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులు మణి ప్రశాంత్ శాస్త్రి, ఉపాధ్యక్షులు గా మడుపతి శివానంద్ స్వామి, ప్రచార కార్యదర్శి సంగయ్య స్వామి. హీరేమఠ, సహకార దర్శిగా జంగం సంగమేశ్వర స్వామి, ముఖ్య సలహాదారులు మఠం సంతోష్ శాస్త్రి ని ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కేశంపేట్ ,కొత్తపేట్, మొగిలిగిద్ద, సర్దార్ నగర్ చేగూర్, పాలమాకుల ఫరూక్నగర్ షాద్నగర్, లేమామిడి, చౌదరిగుడా, మామిడిపల్లి,కొందుర్గ గ్రామం నుండి అర్చకులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని శాలువలతో సన్మానించారు.


## తెలంగాణ వాదులు కవులు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

### -మాజీ మంత్రి సింగిరెడ్డి రవీందర్ రెడ్డి



**వనపర్తి,మార్చి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహాకవి డా,,దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాలలో, తెలంగాణ వాదులు కవులు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సింగిరెడ్డి మంగళవారం కరపత్రం విడుదల సందర్భంగా అన్నారు. సాహితీ కళావేదిక తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యములో మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి అధ్యక్షతన 29.03.2025రోజు దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ నందు మహాకవి డాక్టర్.దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహింపబడతాయని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ తెలిపారు. దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకల సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో విడుదల చేసారు. ఈ సందర్భంగానిరంజన్ రెడ్డి మాట్లాడుతూదాశరథి కృష్ణమాచార్య రచనలు ఈ తరానికి రాబోవు తారలకు స్ఫూర్తిదాయకం కావాలని ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని సాహితీవేత్తలు,కవులు,కళాకారులు ,తెలంగాణవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి కృష్ణానాయక్, వాకిటి.శ్రీధర్, పలుస.రమేష్ గౌడ్, ఉంగ్లం.తిరుమల్, మహేష్ వర్ రెడ్డి,నందిమల్ల.అశోక్, పలుస.శంకర్ గౌడ్,నారాయణ్ రెడ్డి,బైరోజుచంద్రశేఖర్, గంధం.నాగరాజు, చిట్యాల.రాము, జోహేబ్బ్ హుస్సేన్, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షుడికి ఘన స్వాగతం



**ఆమనగల్లు, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత మొట్టమొదటి సారిగా ఆమనగల్లు మున్సిపాలిటీకి విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో బిజెపి మరియు బిజెవైఎం నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేముల నరేందర్ రావుకు ప్రత్యేకంగా సత్కారం నిర్వహించగా, ఈ సందర్భంగా నాయకులు పార్టీకి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బిజెపి నాయకత్వం గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండలం బిజెపి అధ్యక్షుడు యాదగిరి, నాగర్ కర్నూలు పార్లమెంట్ బిజెవైఎం కో-కన్వీనర్ రవిరథోడ్, కల్వకుర్తి నియోజకవర్గ బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, చెక్కల సాయి కుమార్, దేవేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ గ్రామంలో ఉచిత కంటి శిబిరం



**రంగాపూర్, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగాపూర్ గ్రామంలో సాధురం ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించడం ద్వారా గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఒక కీలకమైన ముందడుగు వేయబడింది. ఈ శిబిరంలో 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 10 మందికి కంటి ఆపరేషన్లు గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పి. పురుషోత్తమ చారి, డాక్టర్ ఎమ్మెస్ రెడ్డి, క్యాంప్ కోఆర్డినేటర్ అశ్వాల బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటి రాథోడ్, మాధవరెడ్డి, బాల్రెడ్డి, మసూద్ ఆచారి, కమలాకర్, శ్రీనివాస్, కారోబార్ అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరం గ్రామ ప్రజల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడింది. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి తగిన చికిత్స అందించడం ద్వారా, సాధురం ఐ హాస్పిటల్ సమాజ సేవలో తన పాత్రను మరింత బలపరచింది. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలలో ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో కూడా సహాయపడింది.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

## రంజాన్, ఉగాది పండుగల సందర్భంగా షాద్ నగర్ పోలీస్ శాఖ అధ్వర్యంలో శాంతి సమావేశం ఏర్పాటు

-ముఖ్య అతిధులుగా ఏసీపీ రంగస్వామి, మున్సిపల్ కమీషనర్ సునీతా రెడ్డి



**షాద్ నగర్, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని బుగ్గారెడ్డి గార్డెన్ లో షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ అధ్యర్యంలో రంజాన్, ఉగాది పండుగలను పురస్కరించుకొని శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏసీపీ రంగస్వామి, మున్సిపల్ కమీషనర్ సునీత రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాంతి సమావేశం కు విచ్చేసిన హిందూ, ముస్లిం మతపెద్దలు, నాయకులు, యువకులు పాల్గొని హిందూ ముస్లిం ఐక్యత గురించి ప్రస్థావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాద్ నగర్ ఇప్పటివరకు ఎలాంటి మతపరమైన సంఘటనలు జరుగలేదని ఇక్కడ అందరు శాంతి, ప్రేమ, ఐక్యత తో ఉంటారని తెలిపారు. అందరు పండుగలను శాంతియుతంగా, ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. ఇక్కడ హిందూ ముస్లిం లు గంగా జమున తహజీబ్ ల కలిసి మెలిసి ఉంటారని తెలిపారు.నేటి సమాజం లో మనుషులకు కావలిసింది మంచి ప్రవర్తన కావాలని దాని వల్ల ఎలాంటి సంఘటనలు జరుగవని అన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మరియు మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ ముందుగా హిందూ, ముస్లిం సోదరులకు రంజాన్, ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలకు పోలీస్ శాఖ మరియు మున్సిపల్ శాఖ సహకారం ఎప్పుడు ఉంటుందని, ప్రతి ఏరియాలో పోలీస్ బందోబస్త నిర్వహిస్తామని అలాగే దేవాలయాలు, మస్జీద్ ల వద్ద లైట్లు, పరిశుభ్రత గురించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ శాంతి సమావేశం లో బీజేపీ నాయకులు అందె బాబయ్య, బెంది మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,రబ్ జామి, ప్రశాంత్, సయ్యద్ మాసూద్ ఖాజీ, ఆశ్రఫ్ హుస్సేన్, జమృద్ ఖాన్, సర్వర్ పాషా, ముబీన్ గోరి,అసద్ అలీ,వీర్లపల్లి అన్వార్,మాజీ సర్పంచ్ సలీం, పెంటనోళ్ల నర్సింహా, బిలాల్, జఫర్, ఆమెర్, అజ్జు,మున్నా, యూనుస్, మహబూబ్, అలీమ్ సఖిబ్,తదితరులు పాల్గొన్నారు.

## పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు

-ఏప్రిల్ నెల మహనీయుల మాసంగా పాటించండి
-కేవీపీఎస్ నాగర్ కర్నూల్ జిల్లాస్థాయి సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు




**కల్వకుర్తి, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలో టీఎస్ యూటీఎఫ్ భవనం నందు కేవీపీఎస్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం, దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హోటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చోనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళు లర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు . కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు మాట్లాడుతూ జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు.జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు పులిజాల అశోక్ న్యాయవాది గుండె మల్లేష్ అంబేద్కర్ జాతర నాయకుడు సుధాకర్ కేవీపీఎస్ మహిళా విభాగం జిల్లా కన్వీనర్ బాలమని కో కన్వీనర్ స్వాతి టి ఎస్ యూ టి ఎఫ్ జిల్లా నాయకులు టి చిన్నయ్య పరమేశ్వరయ్య ఏ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# హైదరాబాద్ న్యాయవాది హత్యపై ఆమనగల్లు బారాసోసియేషన్ ఆగ్రహం



**ఆమనగల్లు, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్‌లో జరిగిన న్యాయవాది ఇజ్రాయిల్ హత్య పై ఆమనగల్లు బారాసోసియేషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కత్తితో దాడి చేసి అమానుషంగా హత్య చేసిన నిందితుడికి వెంటనే ఉరిశిక్ష విధించాలని బారాసోసియేషన్ నాయకత్వం డిమాండ్ చేసింది. ఈ సంఘటనతో మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. బారాసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ న్యాయవాదులు నిందితుడికి కఠిన శిక్ష విధించాలని, అలాగే ప్రభుత్వం వెంటనే "అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్"ను అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా బారాసోసియేషన్ అధ్యక్షుడు మల్లేపల్లి జగన్, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు మాట్లాడుతూ న్యాయవాదుల భద్రతను నిర్ధారించే దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని హితవు పలికారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రామకృష్ణ, శేఖర్, మధు, మల్లేష్, జగన్ గౌడ్, గణేష్, సంతోష్, కృష్ణ, శిరీష్, బిక్కనాయక్, మురళి కృష్ణ, నరేందర్, సర్దార్, శ్రీనివాస్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. న్యాయవాదుల హక్కులను రక్షించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ హత్య ఘటన న్యాయవాదుల్లో ఆందోళన మాత్రమే కాదు, న్యాయ వ్యవస్థ భద్రతా చర్యలపై పునరాలోచన అవసరాన్ని మరింతగా స్పష్టం చేస్తోంది. న్యాయవాదులకు గౌరవం, రక్షణ కల్పించడంలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఈ నిరసన కార్యక్రమం స్పష్టం చేసింది.

## నవోదయ కు ఎంపికైన ఫ్రోబెల్ పాఠశాల విద్యార్థి వర్షిత్

**గణపురం , మార్చి 25 మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల కేంద్రంలోని ఫ్రోబెల్ పాఠశాల విద్యార్థి ఈ .వర్షిత్
నవోదయ సీటు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతూ నవోదయ పోటీ పరీక్షలు హాజరై , వెలువడిన ఫలితాల్లో మామునూరు నవోదయ కు సీటు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నవోదయ సీటు సాధించిన వర్షిత్ కు కరస్పాండెంట్ కృష్ణ గౌడ్, యాదగిరి గౌడ్, పబ్బశంకర్ గౌడ్, జగన్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

# కల్లుగీత కార్మికుడు ఆత్మహత్య

**కల్వకుర్తి, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మండల పరిధిలో గల పంజుగుల గ్రామంలో మంగళవారం రోజు గ్రామ శివారులో గల పాటు గడ్డ ప్రాంత పొలంలో తాళ్ల వెంకటయ్య గౌడ్ (52) అనారోగ్యంతో బాధపడుతూ తట్టుకోలేక చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్తులు తెలిపారు మృతుని కి తల్లి భార్య పిల్లలు ఉన్నారుఅని తెలిపారు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు .

# రేషన్ బియ్యం అక్రమ రవాణా పై పోలీసుల కొరడా




**మిర్యాలగూడ, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసు మరోసారి వెలుగులోకి వచ్చింది. పోలీసులు చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరొక నిందితుడు రిమాండ్‌లో ఉన్నాడు. మిర్యాలగూడ-నాగార్జునసాగర్ మార్గంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తుండగా, పోలీసులు పట్టుకున్న వాహనాల్లో 74 క్వింటాల రేషన్ బియ్యం, ఒక లారీ మరియు రెండు బొలెరో వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను సబ్ డివిజన్ డీఎస్పీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ వెల్లడించారు. డీఎస్పీ రాజశేఖర్ మాట్లాడుతూ, ఈ నిందితులపై రౌడీషీట్ నమోదు చేయబడిందని, అక్రమ రేషన్ వ్యాపారాలను అడ్డుకోవడం కోసం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పీడీ యాక్ట్ అమలు చేయడం ద్వారా ఈ రకమైన అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై భవిష్యత్‌లో మరింత కఠినమైన నిఘా ఉంటుంది అని హెచ్చరించారు. ప్రభుత్వ నిధులతో ప్రజలకు అందాల్సిన రేషన్ అక్రమ రవాణా కేసులో పోలీసులు చూపిన స్పష్టత, ఉత్సాహం నల్గొండ జిల్లాలో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచింది. ఈ చర్యలు రేషన్ సరఫరా వ్యవస్థలో పారదర్శకతను మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తున్నాయి.

## చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల కానుకల లెక్కింపు పూర్తి



**నార్కట్ పల్లి, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు సమర్పించిన కానుకలను 41 రోజుల తరువాత లెక్కింపు నిర్వహించారు. ప్రధాన హుండీ నుంచి రూ. 28,26,120 ఆదాయం వస్తుండగా, గట్టు కింద ఉన్న అమ్మవారి ఆలయం హుండీ నుండి రూ. 4,02,640 రాబడింది. మొత్తంగా ఈ రెండు హుండీల ద్వారా రూ. 32,28,760 సమీకృతమైందని ఆలయ ఈవో నవీన్ కుమార్ వెల్లడించారు. భక్తుల దీక్షాభిక్షలను ప్రతిబింబించే ఈ విరాళాలు ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు నిలుస్తాయని ఆయన తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమానికి భక్తులు ఉత్సాహంగా హాజరై, తమ ఆరాధనకు స్పందించిన దేవుని కృతజ్ఞతగా సేవలను మరింత పెంచేందుకు ప్రోత్సహించారు. ఆలయానికి వచ్చిన విరాళాలపై మరింత సత్వర చర్యలు చేపట్టాలని ఈవో పేర్కొన్నారు.

## కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**వంగూరు, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వంగూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ్ లక్ష్మి మరియు షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేశినేని పండిత్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్వోతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పేద వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి కోసం పాటుపడుతుందని నాయకులు పేర్కొన్నారు. దేశంలో వ్యవసాయ రంగానికి ప్రత్యేక కార్యచరణ రూపకల్పన చేసి, ప్రతి రైతు ఆనందంగా జీవించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాదమోని రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు క్యామ్ మల్లేష్, వివిధ గ్రామాల లబ్ధిదారులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అంకితభావాన్ని చాటిచెప్పింది.

# నియోజక వర్గంలో నిరుద్యోగులు లేకుండా చేయడం మా లక్ష్యం





## - టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి

**కల్వకుర్తి, మార్చి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా విజయవంతమైంది. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకుఉద్యోగావకాశాలు కల్పనే ధ్యేయంగా ముందుకువెళ్తున్నామని,దాదాపు పదివేల మందికిపైగా యువతకు ఉద్యోగాల అవకాశాలు అందించేందుకు ప్రతిదినం పని చేస్తున్నామని జాబ్ మేళాలో 2500 మందికిపైగా నిరుద్యోగులు పాల్గొన్నారని తెలిపారు. వారికి వివిధ రంగాలకు చెందిన 68 రకాల కంపెనీల ప్రతినిధులు పాల్గొనడం జరిగిందని, జరిగిన జాబ్ మేళ కార్యక్రమంలో భాగంగా దాదాపు 230 మందికి పైగా అభ్యర్థులకు తక్షణమే ఆఫర్ లెటర్స్ అందించడంజరిగిందని చెప్పారు. కల్వకుర్తి ప్రాంత యువత కోసమై ప్రతి సంవత్సరం కూడా సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేస్తూ, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులందరికి ప్రత్యేకంగా శుభాకంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి సుభాషిణి,ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వమే పరమావిధిగా గుజ్జ వీణ, సతీష్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు..

## పబ్లిక్ గార్డెన్స్ వద్ద అన్నదాన కార్యక్రమం... ఔదార్యాన్ని చాటిన గుజ్జ వీణ, సతీష్ రెడ్డి దంపతులు...





**హైదరాబాద్, మార్చి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: అవకాశం దొరికితే చాలు సేవా కార్యక్రమాలకు సిద్ధంగా ఉండే గుజ్జ సతీష్ రెడ్డి, వీణ దంపతుల వారి వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను మంగళవారం వినూత్నంగా, అత్యంత సామాన్యంగా నిర్వహించారు. అసెంబ్లీ సమీపంలోనే పబ్లిక్ గార్డెన్స్ వద్ద ఉన్న బీదలకు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది నిరుపేదలు హాజరై తృప్తిగా భోజనం చేశారు. ఇక పూర్వపరాలలోకి వెళితే ఎక్కడో నగర శివారు తుర్కయంజాల్ ప్రాంతంలో నివాసం ఉండే జి.సతీష్ రెడ్డి కుటుంబం సేవా దృక్పథంలో మాత్రం ముందుంటుంది. వాళ్ల ఇంట్లో కుటుంబ సభ్యుల పుట్టినరోజు వేడుకలు, శుభకార్యాలు వస్తే చాలు సకుటుంబ సపరివారంగా అప్పటికప్పుడు తుర్కయంజాలకు సుదూర ప్రాంతమైన పబ్లిక్ గార్డెన్స్ వద్ద గతంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. అదేవిధంగా గతంలో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఆ దంపతులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా మంగళవారం సతీష్ రెడ్డి, వీణ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పబ్లిక్ గార్డెన్స్ సమీపంలోని నిరుపేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది నిరుపేదలు తృప్తిగా భోజనం చేసి వారిని ఆశీర్వదించారు. నిరాడంబరంగా జరిగిన ఈ అన్నదాన కార్యక్రమంలో గుజ్జ సతీష్ రెడ్డి అమ్మ గారు ఇందిరమ్మ మరియు గుజ్జ సతీష్ రెడ్డి వీణ దంపతుల కుమారులు సుహాన్ రెడ్డి, శ్రీహన్ రెడ్డి, వీణ వల్ల అమ్మ గారు లక్ష్మి, పిన్ని సుమతీ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా హాజరయ్యారు. ఏది ఏమైనప్పటికి తాము సంపాదించే దాంట్లో కొంతమేరకు బీద ప్రజలకు సేవ చేసి తృప్తిని, సంతృప్తిని పొందే వీణ సతీష్ రెడ్డిల- దంపతులను అభినందించాల్సిందే.

# రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ డిమాండ్

- ఈనెల 20న 17,162 మెగావాట్ల గరిష్ట స్థాయి నమోదు
- వివరాలు వెల్లడించిన తెలంగాణ విద్యుత్ శాఖ



హైదరాబాద్‌మార్చి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని ఆ శాఖ తెలిపింది. ఈ నెల 20వ తేదీ సాయంత్రం 4:39 గంటలకు, తెలంగాణలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి (17,162 మెగావాట్లు) చేరుకుంది, ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో గరిష్ట డిమాండ్ 15,623 మెగావాట్లుగా నమోదైంది అలాగే రోజువారీ విద్యుత్ వినియోగం కూడా 331.161 మిలియన్ యూనిట్లకు చేరింది. గత మూడు యాసంగి సీజన్లలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో 12 నుంచి 59.36 శాతం పెరిగింది. వేసవిలో పెరిగిన వినియోగం, వ్యవసాయ రంగంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా తదితర కారణాలతో విద్యుత్ వినియోగం పెరిగిందని విద్యుత్ శాఖ వెల్లడించింది. తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ పరిధిలో విద్యుత్ అంతరాయాలు 24.01 శాతం తగ్గగా, రాష్ట్రము మొత్తం మీద 23.64 శాతానికి తగ్గాయిన పేర్కొంది. సిబ్బంది, అధికారులు నిబద్దతతో పని చేయడంతోనే ఎలాంటి అంతరాయం లేకుండా రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతున్నామని దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్ ముషారఫ్ ఫరూఖి తెలిపారు.

# ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

ఏడాదయినా కార్యరూపం దాల్చని పథకం




హైదరాబాద్ మార్చి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏడాది కింద ప్రకటించారు. అయినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని కెసిఆర్, రేవంత ప్రకటించినా ఇద్దరూ మాటతప్పారు. గతేడాది జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొఫైల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయనా అన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కానీ ఏడాది గడిచింది. దీనిపై అడుగు ముందుకు పడలేదు. కనీసం చర్చ లేదు. ఎక్కడా కార్యాచరణ కానరావడం లేదు.

# దీపక్ హుడాకు అబ్బాయిలంటే ఇష్టం

-స్వీటీ బూరా



హైదరాబాద్ మార్చి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

కబడ్డీ ప్లేయర్ దీపక్ హుడాపై ఆయన భార్య స్వీటీ బూరా సంచలన ఆరోపణలు చేశారు. హుడాకు అబ్బాయిలంటే ఆసక్తి అని చెప్పారు. తాను విడాకులు ఇవ్వమని కోరుతున్నానని, ఎలాంటి ఆస్తిని అడగట్లేదని పేర్కొన్నారు. దీపక్ తనను దారుణంగా వేధించడమే కాకుండా చెడుగా చిత్రీకరిస్తున్నాడని తెలిపారు. కాగా దీపక్ తనను వేధిస్తున్నాడని స్వీటీ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

# జనరిక్ మందులు : అపోహాలు వర్సెస్ వాస్తవం

ఇటీవలి కాలంలో జనరిక్ మందులు అనే అంశం ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. జనరిక్ మందులు ఏమిటి? అవి నిజంగా పనిచేస్తాయా? బ్రాండెడ్ మందులకు సమానమేనా? అనే అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జనరిక్ మందులు తక్కువ ధరకు లభిస్తాయన్న కారణంగా చాలా మంది వాటి నాణ్యతపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే, సమాజంలో ఉన్న ఈ అపోహలను నివృత్తి చేయడం మన బాధ్యత.

**జనరిక్ మందులు అంటే ఏమిటి?**

ఒక కొత్త ఔషధాన్ని అభివృద్ధి చేయడానికి ఫార్మా కంపెనీలు పరిశోధనలు, ప్రయోగాలు, క్లినికల్ ట్రయల్స్ నిర్వహించాలి. ఈ ప్రక్రియలో భారీగా ఖర్చు వస్తుంది. అందుకే, ఆ మందు తయారీపై కంపెనీకి 20 ఏళ్ల పాటు పేటెంట్ హక్కులు ఉంటాయి. ఈ కాలంలో ఆ మందును మరెవరూ అనుమతి లేకుండా తయారు చేయలేరు. ఇలా ప్రత్యేక హక్కులతో విక్రయించే మందులను బ్రాండెడ్ మందులు ( Branded Drugs ) అంటారు.

పేటెంట్ గడువు ముగిసిన తర్వాత, అదే ఫార్ములాతో ఇతర కంపెనీలు కూడా ఆ మందును తయారు చేసి విక్రయించవచ్చు. ఈ మందులను జనరిక్ మందులు (Generic Drugs ) అంటారు. ఇవి బ్రాండెడ్ మందుల మాదిరిగానే పని చేస్తాయి, ఎందుకంటే వీటి సూత్రం (formula) పూర్తిగా ఒకేలా ఉంటుంది.

**జనరిక్ మందులు విశ్వసనీయమా?**

తక్కువ ధరకు లభిస్తున్నాయి కాబట్టి జనరిక్ మందులు నకిలీ కావచ్చు, సరిగా పనిచేయవు అనే అపోహలు ప్రజల్లో ఉన్నాయి. కానీ ఇది నిజం కాదు. భారత ప్రభుత్వ ఔషధ నియంత్రణ శాఖ (DCGI) మరియు అమెరికా FDA లాంటి నియంత్రణ సంస్థలు జనరిక్ మందులపై కఠినమైన నాణ్యతా ప్రమాణాలను అమలు చేస్తాయి.

జనరిక్ మందుల ధరలు తక్కువగా ఉండటానికి ప్రధాన కారణం – వీటి తయారీకి కొత్త పరిశోధన అవసరం ఉండదు. ఫార్ములా ఇప్పటికే అందుబాటులో ఉన్నందున కేవలం ఉత్పత్తి ఖర్చు మాత్రమే ఉంటుంది. ఈ కారణంగా జనరిక్ మందులు బ్రాండెడ్ మందులతో పోల్చితే 30 శాతం నుండి 80 శాతం తక్కువ ధరకు లభిస్తాయి.

**బ్రాండెడ్ మందులు ఎందుకు ఖరీదైనవి?**

ఫార్మా కంపెనీలు ఔషధ పరిశోధన, క్లినికల్ ట్రయల్స్ కోసం పెట్టుబడి పెడతాయి. ఈ పెట్టుబడిని తిరిగి పొందడానికి, ఆ మందును అధిక ధరకు విక్రయిస్తాయి. అయితే, బ్రాండెడ్ మందుల ధర వాస్తవ ఉత్పత్తి ఖర్చుతో పోల్చితే అనేక రెట్లు అధికంగా ఉంటుంది.

అలాగే, ఫార్మా కంపెనీలు వైద్యులకు తమ బ్రాండెడ్ ఔషధాలను ప్రోత్సహించేందుకు భారీగా ఖర్చు చేస్తాయి. ఉచిత విదేశీ పర్యటనలు, బహుమతులు, ప్రోత్సాహకాలు వంటి అంశాలు కూడా మందుల ధర పెరగడానికి ప్రధాన కారణాలు.

**ఉదాహరణకు:**

-డైక్లో ఫెనాక్ సోడియం SR (Voveran) - 10 మాత్రల బ్రాండెడ్ ధర ?51.91

-ఇదే ఔషధం జనరిక్ రూపంలో – జనఔషధి స్టోర్‌లో ?3.35 మాత్రమే

ఈ తేడా వల్ల స్పష్టమవుతుంది – మందు నాణ్యతలో కాదు, ధరలోనే వ్యత్యాసం ఉంది.

**ఫార్మా మాఫియా ప్రభావం**

ఫార్మా కంపెనీలు తమ బ్రాండెడ్ మందులను ప్రచారం చేయించేందుకు మెడికల్ రిప్రెజెంటేటివ్‌ల ద్వారా వైద్యులను ప్రోత్సహిస్తాయి. వైద్యులు జనరిక్ మందులను సూచిస్తే, ఈ కంపెనీలకు నష్టం ఏర్పడుతుంది. అందుకే జనరిక్ మందులపై అపోహలు సృష్టించి, ప్రజల్లో భయం కలిగించడానికి ప్రయత్నిస్తుంటాయి. అయితే, కొంతమంది నిబద్ధతగల వైద్యులు మాత్రం జనరిక్ మందులను ప్రోత్సహిస్తూ ప్రజలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కృషి చేస్తున్నారు.

**ప్రజలకు అవగాహన పెంచాల్సిన అవసరం**

జనరిక్ మందులపై ప్రజల్లో ఇప్పటికీ అనేక అపోహలు ఉన్నాయి. కానీ, ప్రభుత్వ ప్రయత్నాలు ఈ అపోహలను తగ్గించేందుకు ముందడుగు వేస్తున్నాయి. ముఖ్యంగా ప్రధాన మంత్రి భారతీయ జనఔషధి యోజన (PMBJP) ద్వారా దేశవ్యాప్తంగా 5000కి పైగా జనఔషధి స్టోర్లను ఏర్పాటు చేశారు. ఈ స్టోర్లలో నాణ్యతా ప్రమాణాలు గల జనరిక్ మందులు అత్యల్ప ధరకు లభిస్తున్నాయి.

**జనరిక్ మందులను ప్రోత్సహించాలి -సమాజ హితం**

జనరిక్ మందుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా:

1. ఆరోగ్య ఖర్చు తగ్గుతుంది – సామాన్య ప్రజలకు సరసమైన ధరలకు ఔషధాలు అందుబాటులోకి వస్తాయి.
2. ఫార్మా మాఫియాను అరికట్టవచ్చు – కార్పొరేట్ కంపెనీల అధిక లాభాలను నియంత్రించవచ్చు.
3. ప్రజా అవగాహన పెంచాలి – జనరిక్ మందులు సురక్షితమైనవని, బ్రాండెడ్ మందులతో సమానమని ప్రజలకు తెలియజేయాలి.

జనరిక్ మందులపై అపోహలను పోగొట్టేందుకు, ప్రజలకు నాణ్యతా ఔషధాలను అందించేందుకు మనం ముందుకు రావాలి.

నిజం ఒక్కటే -జనరిక్ మందులు బ్రాండెడ్ మందులతో సమానంగా పనిచేస్తాయి. ఇప్పుడు వీటిని స్వీకరించాల్సిన సమయం వచ్చింది.

వ్యాసకర్త
నరేష్ దండు
లోకహితం - ప్రజాహితం - నేను సహితం



# సమన్వయంతో సమస్యలకు పరిష్కారం

- వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలపై ప్రత్యేక దృష్టి
- హైడ్రా -జీహెచ్ఎంసీ కమిషనర్ల సమావేశం
- కమిటీలు వేసి ఇబ్బందులు అధిగమించేందుకు చర్యలు



హైదరాబాద్,మార్చి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై హైడ్రా, జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి పెట్టాయి. విపత్తుల సమయంలో సంభవించే సంఘటనలతోపాటు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరు విభాగాలు సమీక్షించాయి. వరద ముప్పుతోపాటు, అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కె.ఇలంబర్తి మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ డిపార్టుమెంట్‌తోపాటు.. హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరద ముప్పు నివారణతోపాటు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటానికి ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో ప్రాంతాలవారీగా కమిటీలు వేయాలని నిర్ణయించారు. ఈ రెండు కమిటీలు ఎప్పటికప్పుడూ సమావేశమై, సమస్యలు ఉత్పన్నం కాకుండా సమన్వయంతో చూడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఏ ప్రాంతంలో ఎక్కువ జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయనే విషయాన్ని తెలుసుకోవడమే కాకుండా, ఆయా ప్రాంతాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని భావించారు. ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతం నుంచే తనిఖీలు ప్రారంభించి, వారిని అప్రమత్తం చేయాలని ఓ నిర్ణయానికొచ్చారు. నిబంధనలు ఏం చెబుతున్నాయి.. వాటిని నివాసితులు, వాణిజ్యసముదాయాల యజమానులు పాటిస్తున్నారా అనేది తరచూ తనిఖీలు చేయాలని భావించారు. నగరంలో వరద ముప్పు ఉన్న 141 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించిన అధికారులు, అక్కడ పరిస్థితి ఎలా ఉంది, వరద నివారణకు తీసుకున్న చర్యలపై ఇరువురు కమిషనర్లు సమీక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, కల్వర్టులు, నాలాలు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. క్యాచ్‌మెంట్ ప్రాంతాలను గుర్తించి, వరద నీరు దగ్గర్లో చెరువుకు చేరేలా చూడాలని సూచించారు. జోనల్ స్థాయి కమిటీలు అక్కడి సమస్యకు సమాధానం చెప్పేలా ఉండాలని భావించారు. సమస్యపై పూర్తి అవగాహన ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడికక్కడా జవాబూదారీ వ్యవస్థను రూపొందించినప్పుడే వరద ముప్పుతోపాటు అగ్ని ప్రమాదాలను నివారించగలమని వారు నిర్ణయానికొచ్చారు.

# క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు గుల్ల

- ఆత్మహత్య చేసుకున్న యువకుడు
- ఆత్మహత్య పరిష్కారం కాదన్న సజ్జన్నార్



హైదరాబాద్‌మార్చి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామానికి చెందిన 24 ఏళ్ల సోమేశ్ క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమేశ్ తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని తన కొడుకు సోమేశ్ తెల్లవారు 4గంటలకు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తమ ఇంటి సమీపంలోని గౌడవెల్లిలో రైల్ ట్రాక్ పై పడుకొని ఆత్మహత్య చేసుకున్నడన్నారు. లక్షల్లో సోమేశ్ క్రికెట్ బెట్టింగ్ పెట్టాడని తెలిపారు. గతంలో తమ కూతురు వివాహం కోసం సోమేశ్ అప్పు చేశాడని అప్పు తీర్చామన్నారు. అందరితో బాగానే మాట్లాడాడని.. రాత్రి ఏం జరిగిందో? ఎవరు టార్చర్ చేశారో తెలియదన్నారు. మనోవేదనకు గురై సోమేశ్ సూసైడ్ చేసుకున్నాడని.. తమకు కడుపుకోత మిగిల్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన ఈ అన్యాయం ఎవరి కుటుంబంలో జరగకూడదని ఆ తల్లిదండ్రులు తెలిపారు. బెట్టింగ్ యాప్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. సోమేశ్ చనిపోయే ముందు స్నేహితులకు వాట్సప్‌లో లొకేషన్ షేర్ చేశాడని.. తామంతా లొకేషన్ కి వెళ్లేసరికి మృతదేహం పడి ఉందని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాద ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సమస్య ఏదైనా సరే.. ఆత్మహత్య అనేది పరిష్కారం కాదు అని యువతకు సూచించారు. బెట్టింగ్ భూతాన్ని పూర్తిగా నిర్మూలించడానికి సజ్జనార్ అవిరామ కృషి చేస్తున్న విషయం తెలిసిందే. సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో ఈవిధంగా రాసుకొచ్చారు. 'ఆన్ లైన్ బెట్టింగ్ భూతానికి వ్యసనపరులై బలవన్మరణాలకు పాల్పడకండి. ఆలోచించండి.. మీరు క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల మీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంతటి క్షోభను అనుభవిస్తారో ఆలోచించండి.